అవినీతిపై అక్షర సమరం
# మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 339 | గురువారం 30 అక్టోబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-



## ముందస్తు చర్యలతో
# నష్టం తగ్గింది

- డిప్యూటీ సీఎం పవన్
- ముందస్తుగా తీసుకున్న చర్యలతో నష్ట నివారణ కొంత వరకు తగ్గించాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపు కారణంగా చాలా జాగ్రత్తలు తీసుకున్నాం
- ప్రజలకు ఎలర్ట్ మెసేజ్‌లు కూడా పంపాం
- పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో బాగా నష్టం జరిగిందని వెల్లడి





కృష్ణా

జిల్లాలోని అవనిగడ్డ నియోజకవర్గంలో మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన కొనసాగుతోంది. పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. మొంథా తుపాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా పంట నష్టంపై ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను తిలకించారు. అనంతరం పవన్ - మిగతా3లో



## లింగాల బ్రిడ్జ్‌పై మున్నేరు వరద ప్రవాహం, వాహనాల రాకపోకలు నిలిపేత

- ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రి.. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,
- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కలసి మునేరు పరిశీలన
- లోతట్టు ప్రాంతప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి



**అంకుశం ప్రతినిధి విజయవాడ అక్టోబర్ 30**

వత్సవాయి మండలం లోని లింగాల బ్రిడ్జ్ పై కి మున్నేరు వరద ప్రవాహం రావటంతో మున్నేరు బ్రిడ్జ్ పై నుంచి వాహనాల రాకపోకలు నిలిపివేయాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా వుండాలని ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రి %డ% రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్ అధికారులకు సూచనలు చేశారు. గురువారం రాత్రి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు,కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ , జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య లతో కలిసి లింగాల బ్రిడ్జ వద్ద మున్నేరు ప్రవాహాన్ని పరిశీలించారు. తెలంగాణలో కురిసిన వర్షాల వల్ల దిగువకు - మిగతా2లో

## రాష్ట్ర పండుగగా భక్త కనకదాస జయంతి

**వచ్చే నెల 8న రాష్ట్ర జయంతి కల్యాణదుర్గంలో నిర్వహణ.. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**అంకుశం ప్రతినిధిఅమరావతి : అక్టోబర్ 30**

సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస జయంతిని వచ్చే నెల ఎనిమిదో తేదీన రాష్ట్ర జయంతిగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్ర జయంతిని అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో నిర్వహించనున్నామని, ఈ ఉత్సవానికి మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నారని వెల్లడించారు. ఈ మేరకు గురువారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస తన కీర్తనలు, రచనలతో సమాజంలో అసమానతులపైనా, కుల వ్యవస్థపైనా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారన్నారు. సామాజిక రుగ్మతల నిర్మూలనకు కనకదాస చేసిన సేవలు శ్లాఘనీయమన్నారు. అటువంటి మహనీయుని జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం ఆనందకరమన్నారు. గతేడాది అనంతపురంలో భక్త కనకదాస రాష్ట్ర స్థాయి జయింతిని నిర్వహించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఈ ఏడాది అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో రాష్ట్ర స్థాయి భక్త కనకదాస జయంతిని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు రెండ్రోజుల్లో కూటమి ప్రభుత్వం విడుదల చేయనుందని తెలిపారు. వచ్చే నెల ఎనిమిదో తేదీన అన్ని జిల్లాల్లోనూ భక్త కనకదాస - మిగతా2లో



## మొంథా తుఫాను వల్ల పంట నష్టపోయిన రైతాంగాన్ని, బాధితులను ఆదుకోవాలి

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య**



**అంకుశం ప్రతినిధి విజయవాడ అక్టోబర్ 30**

మొంథా తుఫాను సృష్టించిన భీభత్సం వలన రాష్ట్రంలో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని, తుఫాను బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు జి.ఈశ్వరయ్య నేడొక ప్రకటన విడుదల చేశారు. మొంథా తుఫాను రాష్ట్రంలోని పలు జిల్లాలలో - మిగతా2లో



## ఆర్జేడీ-కాంగ్రెస్ @ 5-కే సర్కార్

- “ఆర్జేడీ-కాంగ్రెస్ పాలనను ఐదు పదాల్లో చెప్పొచ్చు
- కట్టా (నాటు తుపాకీ), క్రూరతా (క్రూరత్వం), కటుత (దురుద్దేశం), కుశాసన (సుపరిపాలన లేకపోవడం), కరప్షన్ (అవినీతి)..
- ఆయుధం ఉన్నచోట క్రూరత్వం ఉంటుంది. ఆటవిక రాజ్యం వస్తుంది
- ఆర్జేడీ అధికారంలో ఉన్న సమయంలో షోరూంలో నుంచి వాహనాలను దోచుకెళ్లారు



## కూటమి సర్కార్ రైతుల నడ్డి విరిచింది

- “పైరు పొట్ట దశలో ఉన్నప్పుడు తుపాను దెబ్బపడింది.
- దీనివల్ల దిగుబడులు బాగా దెబ్బతింటాయి.
- నేలకొరిగిన పంట తిరిగి నిలబడ్డం కష్టమయ్యే పరిస్థితి
- దాదాపు 25 జిల్లాల్లో ప్రభావం చూపింది.
- “మన ప్రభుత్వంలో ఆర్బీకేల వ్యవస్థ అప్రమత్తంగా ఉండేది
- గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు సమన్వయంతో గట్టిగా పనిచేసేది
- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

**ప్రతి పంటకూ ఇ-క్రాప్ చేసే వాళ్లం**

# రైతులంటే చంద్రబాబుకి కక్ష

- ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతాం
- రబీ ప్రారంభమై నెల దాటినా విత్తనాలు ఇవ్వలేరా?
- ఈ-క్రాప్ నమోదులోనూ ఇంత నిర్లక్ష్యమా?
- హెచ్ఎల్‌సీ, హంద్రీనీవా నీటి నిర్వహణలోనూ వైఫల్యం
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



**అంకుశం న్యూస్ అనంతపురం, అక్టోబర్ 20 :** సీఎం చంద్రబాబు నాయుడు కి రైతులంటే కక్ష అని రైతుల సంక్షేమం ఎప్పుడూ పట్టించుకోడని కేవలం గాలి మాటలతో కాలక్షేపణ చేస్తారని రైతుల వ్యతిరేక ప్రభుత్వం ఇది అని అనంత వెంకట్రామిరెడ్డి ఆరోపించారుకూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, రైతాంగ సమస్యలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్ష పోరుకు సిద్ధమవుతున్నట్లు వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రబీ సీజన్ ప్రారంభమై నెల గడిచినా రైతులకు సబ్సిడీతో పప్పుశనగ విత్తనాలు పంపిణీ చేయలేని పరిస్థితి ఉందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక విత్తనాలు, ఎరువులు కూడా సకాలంలో అందడం లేదని తెలిపారు. ఈ ప్రభుత్వం వచ్చాక రెండు ఖరీఫ్, ఒక రబీ సీజన్ ముగిసిందని.. ఇప్పుడు మరో రబీ సీజన్ ప్రారంభమైందన్నారు. ప్రతి సీజన్‌లోనూ రైతులు నిరాదరణకు గురవుతున్నారని తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు వర్షాభావంతో దెబ్బతిన్నాయన్నారు. జిల్లాలో ఖరీఫ్‌లో వేరుశనగ సాధారణ సాగు 4.50 లక్షల ఎకరాలు ఉంటే 2.25 లక్షల ఎకరాల్లోనే సాగు చేసిన పరిస్థితి ఉందని తెలిపారు. ఇప్పుడు పంటకు తెగుళ్లు వ్యాపిస్తున్నాయని, ఫలితంగా దిగుబడులు కూడా రాలేని పరిస్థితి ఉందన్నారు. జిల్లాలో రబీ సీజన్‌లో పప్పుశనగ సాగు 70 వేల హెక్టార్లలో ఉంటుందని, సీజన్ ప్రారంభమై నెల రోజులు అవుతున్నా ఇంకా విత్తనాలు పంపిణీ చేయలేదన్నారు. తీరిగ్గా ఇప్పుడు రిజిస్ట్రేషన్ ప్రారంభించామని అధికారులు ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 40 శాతం సబ్సిడీతో పప్పుశనగ విత్తనాలు అందిస్తే.. నేడు 25 శాతానికి కుదించారని తెలిపారు. గత ఏడాది జిల్లాకు 27 వేల క్వింటాళ్ల పప్పుశనగ కేటాయిస్తే ఈ ఏడాది కేవలం 14 వేల క్వింటాళ్ల మాత్రమే కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. దీనిపై ఒక్క ప్రజాప్రతినిధి కూడా అడిగిన పాపానపోలేదన్నారు. ఇటీవల నిర్వహించిన డీఆర్‌సీ సమావేశంలో ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేస్తామని సాక్షాత్తూ మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పినా ఇంత వరకు అతీగతీ లేదన్నారు. గిట్టుబాటు ధరలు లేకపోతే గతంతో టమోటా పంటను మాత్రమే రైతులు పారేసిన ఘటనలు చూశామని, కానీ నేడు అరటి, చీనీ, మామిడి పంటలను కూడా రోడ్డుపై పడేస్తున్నారన్నారు. మొక్కజొన్న పంట సాగు సమయంలో ధర ఉన్నా చేతికొచ్చిన సమయంలో ఉండడం లేదన్నారు. ఇటీవలి వరకు క్వింటా మొక్కజొన్న రూ.2800 ఉంటే ఇప్పుడు రూ.1800కి పడిపోయిందన్నారు. ఓ వైపు దిగుబడి రాక.. మరోవైపు గిట్టుబాటు ధర లేకపోతే రైతులు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. గిట్టుబాటు ధర కోసం అధికార పార్టీకి చెందిన రాయదుర్గం ఎమ్మెల్యే వ్యవసాయ శాఖ మంత్రికి లేఖ రాసే పరిస్థితి ఉందంటో ఇంతకంటే దారుణం మరొకటి ఉంటుందా? అని అన్నారు. ప్రజాప్రతినిధులు తమ ఆదాయం కోసం చేసే ఆలోచన రైతుల గురించి చేయడం లేదన్నారు. అధికారులు కూడా ప్రజాప్రతినిధుల మెప్పుపొందడం కోసం మాత్రమే పని చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాదిన్నరగా రైతుల పరిస్థితి చూస్తుంటే గతంలోలా వలసలు, రైతుల బలవన్మరణాలు ఎక్కడ జరుగుతాయోనన్న ఆందోళన కలుగుతోందని ఆవేదన చెందారు. వైసీపీ హయాంలో పంట నష్టపోతే ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ వచ్చేదని.. నేడు ఆ పరిస్థితి లేదన్నారు. గత ఏడాదికి సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ ఇప్పటికీ చెల్లించలేదని అన్నారు. వైఎస్ జగన్ హయాంలో ఉచిత పంటల బీమా అందేదని, చంద్రబాబు వచ్చాక రైతులతో ప్రీమియం కట్టించుకుంటున్నారని తెలిపారు. ఇప్పటి వరకు ఎంత నీరు వచ్చిందో తెలియదన్నారు. కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, రైతాంగ సమస్యలపై వైఎస్ఆర్‌సీపీ ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమవుతున్నట్లు తెలియజేశారు.

## సెల్ ఫోన్లకు దూరంగా ఉండండి

- విద్యార్థులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన
- ఆత్మకూరు కేజీబీవీలో కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే





**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 30:** పాఠశాల స్థాయిలోనే కంప్యూటర్ పరిజ్ఞానంపై పట్టు సాధించాలని విద్యార్థినులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో ఆమె కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. 18.50లక్షల ఎస్ఎస్ఏ నిధులతో నిర్మించిన ల్యాబ్ ను, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులతో కలిసి ప్రారంభించారు. శిలాఫలకం ఆవిష్కరించిన తర్వాత ల్యాబ్ లో పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థుల చేత కంప్యూటర్లను ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించారు. విద్యార్థుల ప్రతిభను చూసి ప్రసంశించారు. రూ.1.25 కోట్ల ఎస్ఎస్ఏ నిధులతో నిర్మిస్తున్న అదనపు భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ వచ్చిన తర్వాత అనేక మార్పులు వచ్చాయన్నారు. ప్రాథమిక స్థాయి నుంచే టెక్నాలజీ పై అవగాహన పెంపొందించే విధంగా అనేక మార్పులు చేస్తున్నారన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వ విద్య కోసం ఖర్చు చేస్తున్నారన్నారు. విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని.. ఉపాధ్యాయులు సూచించే విజ్ఞానం వైపు అడుగులు వేయాలని, టెక్నాలజీకి దగ్గరగా ఉండాలని ఎమ్మెల్యే సునీత సూచించారు...

## తిరుమలలో వైభవంగా పుష్పాలు ఊరేగింపు





**అంకుశం న్యూస్ తిరుమల అక్టోబర్ 30:** తిరుమల శ్రీవారి ఆలయంలో కార్తీక మాసం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని నిర్వహించే పుష్పయాగానికి అవసరమైన పుష్పాల ఊరేగింపు గురువారం తిరుమలలో ఘనంగా జరిగింది. తిరుమలలోని కల్యాణవేదిక వద్ద గల ఉద్యానవన విభాగంలో ముందుగా పుష్పాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఉద్యానవన సిబ్బంది, శ్రీవారి సేవకులు కలిసి పుష్పాలను ఊరేగింపుగా శ్రీవారి ఆలయం వరకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఏవైనా తెలియక దోషాలు జరిగి ఉంటే ఆ దోష నివారణకు బ్రహ్మోత్సవాల తర్వాత వచ్చే కార్తీక మాసంలో శ్రీవారి జన్మనక్షత్రమైన శ్రవణా నక్షత్రం రోజున పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. లోక కళ్యాణార్థం 15వ శతాబ్దం నుంచి పుష్పయాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ తరువాత నిలిచిపోయిన ఈ మహోత్సవాన్ని 1980 నుండి టీటీడీ పునరుద్ధరించి నిర్వహిస్తున్నదన్నారు. శ్రీవారి పుష్పయాగానికి బుధవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించినట్లు తెలిపారు. శ్రీవారి ఆలయంలో గురువారం ఉదయం 9 నుండి 11 గంటల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారికి వేడుకగా స్నపన తిరుమంజనం జరిగిందని చెప్పారు. మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు శోభాయమానంగా పుష్పయాగం జరుగుతుందన్నారు. ఇందుకోసం 16 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలను వినియోగిస్తామని చెప్పారు. తమిళనాడు నుంచి ఐదు టన్నులు, కర్ణాటక నుంచి రెండు టన్నులు, ఆంధ్రప్రదేశ్ నుండి రెండు టన్నులు కలిపి మొత్తం 9 టన్నుల పుష్పాలను దాతలు విరాళంగా అందించారని వెల్లడించారు.

# పాపంపేట లో ఎవరు ఆందోళన చెందవద్దు అండగా ఉంటాం







- కట్టుకున్న ఇల్లుకు మీ స్థలానికి మాది బాధ్యత ధైర్యంగా ఉండండి
- పాపంపేట భూవివాదానికి శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేద్దాం
- బాధితులు, పాపంపేట పెద్దలతో పరిటాల శ్రీరామ్ సమావేశం
- పరిటాల శ్రీరామ్, పరిటాల సునీత

**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 30:** అనంతపురం జిల్లా రూరల్ మండలంలోని పాపంపేట భూములపై గత కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది రాజకీయ పార్టీలు పోటాపోటీగా పాపంపేట భూ వివాదం తమకు అనుకూలంగా మలుచుకునేందుకు పావులు కదిపి అనేక ఆరోపణలు గుప్పించారు ఈ నేపథ్యంలో అధికార తెలుగుదేశం పార్టీ స్థానిక శాసన సభ్యురాలు పరిటాల కుటుంబం పాపంపేట భూ సమస్యను పరిష్కరించేందుకు నేరుగా రంగం లోకి దిగింది అక్కడి ప్రజలతో ముఖాముఖి నిర్వహించి శాశ్వతంగా సమస్య పరిష్కారం చేసేందుకు పరిటాల కుటుంబం అడుగులు వేసిందిఅనంతపురం రూరల్ మండల పరిధిలోని పాపంపేట భూ వివాదానికి శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేద్దామని పరిటాల శ్రీరామ్, సునీత పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా ఇక్కడ సామాన్య ప్రజల భూములను, ఇళ్లను మరొకరు కాజేస్తున్నారంటూ వస్తున్న అంశం మీద ఇటీవల పరిటాల శ్రీరామ్ స్పందించారు. మూడు రోజుల క్రితం ఈ అంశంపై మాట్లాడిన శ్రీరామ్.. బాధితులు, పాపంపేట పెద్దలతో సమావేశమవుతామని చెప్పారు. చెప్పిన ప్రకారం బుధవారం రోజు తన క్యాంప్ కార్యాలయంలో బాధితులు, పాపంపేట పెద్దలతో పరిటాల సునీతతో కలసి సమావేశమయ్యారు. సమస్య పరిష్కారానికి ఏం చేయాలన్న దానిపై సుదీర్ఘంగా చర్చించారు. తాత్కాలికంగా ఈ సమస్యకు పరిష్కారం చూపడం కాదని.. మొత్తం ఇక్కడ నివాసముంటున్న వారందరికీ శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నం చేద్దామని శ్రీరామ్ అన్నారు. భవిష్యత్ లో మరెవరూ ఇది మాది అని వచ్చేందుకు వీలు లేకుండా చేసేలా ముందుకెళ్దామన్నారు. సమావేశం తర్వాత బాధితులకు శ్రీరామ్ ఒక స్పష్టమైన భరోసా ఇచ్చారు. మీరు ఉంటున్న నివాస గృహాలతో పాటు మీరు కొన్న ఖాళీ స్థలాలు మీకే చెందేలా శాశ్వత పరిష్కారాన్ని చూపేలా ముందుకు వెళ్దాం అన్నారు. ఇది పాపంపేట వాసులకు ఇస్తున్న భరోసా అని శ్రీరామ్ తో పాటు ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టమైన హామీ ఇచ్చారు. దీనిపై పాపంపేట వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## కపిలేశ్వరాలయంలో ఘనంగా ఛండీ హెూమం ప్రారంభం





**అంకుశం న్యూస్ తిరుపతి అక్టోబర్ 30:** తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఛండీ హెూమం గురువారం ఘనంగా ప్రారంభమైంది. కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో విశేషపూజ, హెూమ మహెూత్సవాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా అక్టోబరు 30 నుండి నవంబరు 07వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు శ్రీ కామాక్షి అమ్మవారి హెూమం (చండీయాగం) వైభవంగా జరుగనుంది. ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పూజ, హెూమం, చండీహెూమం, లఘుపూర్ణాహుతి, నివేదన, హారతి నిర్వహించారు. సాయంత్రం 6.00 నుండి రాత్రి 8.00 గంటల వరకు హెూమం, చండీపారాయణం, సహస్రనామార్చన, విశేష దీపారాధన చేపట్టనున్నారు.

కాగా, గృహస్తులు రూ.500/- చెల్లించి టికెట్ కొనుగోలు చేసి ఒక రోజు హెూమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు.

ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, సూపరింటెండెంట్ చంద్రశేఖర్ , ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అనంతపురం నగర పాలక సంస్థలో జరిగిన అవినీతి పైన న్యాయ విచారణ జరిపించాలి.

- 2019-24మధ్యలో జరిగిన అవినీతి పై మాజీ ఎమ్మెల్యే అనంత నోరు మెదపాలి.
- మైనారిటీ వర్గంకు చెందిన మేయర్ ను కమీషనర్ గౌరవించాలి.



**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 30:** అనంతపురం జిల్లా అనంతపురం నగర కార్పొరేషన్ లో జరిగిన అవినీతిపై న్యాయ విచారణ జరపాలని అవినీతికి పాల్పడ్డ నాయకులపై అధికారులపైకఠినంగా శిక్షించాలని ప్రజల కట్టిన పన్నుల సొమ్మును ప్రజాప్రతినిధులు, అధికారులు దోచుకుంటున్నారు, ఇలాంటి వారిని తరిమి కొట్టే బాధ్యత నగర ప్రజలు తీసుకోవాలని, ప్రజలకు డా. పోతుల నాగరాజు డిమాండ్ చేశారు .గత కొన్ని సంవత్సరాలనుండి నగర పాలక సంస్థ లో కోట్ల రూపాయల అవినీతికి ప్రజాప్రతినిధులు, అధికారులు కలసి దోచుకొని మరల ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేసుకొంటా ఉంటే ఇంత కంటే పెద్ద మోసం ఎక్కడ జరుగుతుంది. అని పోతుల నాగరాజు నిలదీశారు. ప్రజలు కట్టిన పన్నులతో ప్రజలకు వసతులు కల్పించి మెరుగైన పాలనా అందించ వలసిన ప్రజాప్రతినిధులు ఇలా అవినీతి ఊబిలో మునిగి దాదాపు 100 కోట్ల రూపాయలు పైబడి అవినీతి మరొక వైపు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన వందల కోట్ల నిధులలో కూడా పెద్ద ఎత్తున అవినీతి జరిగింది అని ప్రస్తుత అధికార పార్టీ నేతలు ఆరోపణలు చేస్తున్నారు. ఈ రెండు అవినీతి లో మాజీ ప్రజాప్రతినిది ప్రస్తుతం వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు గా కొనసాగుతున్న వ్యక్తి దే ప్రధాన వాటా ఉంది అని పెద్ద ఎత్తున బయట చర్చ జరుగుతుంది. ఈ అవినీతి పైన అయన పైన వస్తున్నా ఆరోపణల పైన మాజీ అనంతపురం %మీూా% సమాధానం చెప్పాలని అనంత నగర ప్రజల పక్షాన రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (%=ూా% )వ్యవస్థాపకులు , పోతుల నాగరాజు డిమాండ్

## రాప్తాడు గ్రామ అభివృద్ధికి కృషి -ఎంపీడీఓ బి.విజయలక్ష్మి



**రాప్తాడు, అంకుశం న్యూస్, అక్టోబర్ 30:** మండల కేంద్రం రాప్తాడును అన్ని విధాలా అభివృద్ధికి చేయడానికి ప్రజా ప్రతినిధుల సహకారంతో కృషి చేస్తున్నామని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి అన్నారు. గురువారం రాప్తాడు గ్రామ పంచాయతీలో కొత్తగా నిర్మిస్తున్న సీసీ రోడ్డును, నీలకంఠేశ్వర స్వామి దగ్గర నూతనంగా నిర్మించిన రచ్చకట్టను పరిశీలించారు. అదేవిధంగా శేఖర్ ఇంటి దగ్గర నుండి 44వ జాతీయ రహదారి వరకు నూతనంగా నిర్మించనున్న మురుగుకాలువ, సీసీ రోడ్డు స్థలాన్ని సందర్శించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ పంపు కొండప్ప, గ్రామీణ నీటి, పారిశుద్ధ్య శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వరలక్ష్మి, సర్పంచ్ సాకే తిరుపాలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సరస్వతి, ఫీల్డ్ అసిస్టెంట్ తలారి శివ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ అధ్యక్షత నమున్సిపల్ కౌన్సిల్ సమావేశం




**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 30:** రామచంద్రపురం పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీగాధంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈసమావేశంలో మంత్రివర్యులు శ్రీవాసంశెట్టి సుభాష్ ,సూచనలతో పెద్దలు వాసంశెట్టి సత్యం 1వ వార్డు నుండి మొదలు 28వ వార్డులలో స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి రాజకీయాలకతీతంగా రామచంద్రపురం పట్టణములో ప్రతివార్డు అభివృద్ధి చెందాలని,ప్రతి వార్డుకు సంబంధించి అనేక అభివృద్ధి పనులకు సిఫార్స్ చేయడం జరిగింది. ఈఅంశాన్ని గౌరవ కౌన్సిల్ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా అంగీకరించడం జరిగింది.ముఖ్యంగా ఈకౌన్సిల్ సమావేశంలో, జగనన్న కాలనీలో ఇల్లులు నిర్మాణంలో,జరిగిన అవకతవకలు గురించి, పలువురు కౌన్సిలర్స్ ప్రస్తావించడం జరిగింది. ప్రతి లబ్ధిదారులకు పూర్తి న్యాయం జరిగే వరకు,హౌసింగ్ D.E తో పాటు మున్సిపల్ కమిషనర్ కూడా బాధ్యత తీసుకుని లబ్ధిదారులకు, న్యాయం జరిగేలాగా కృషి చేయాలని పలువురు కౌన్సిలర్స్ కోరడం జరిగింది. అదేవిధంగా కుక్కల గురించి సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం వాటిని నిర్మూలించే కార్యక్రమం చేయాలని కోరడం జరిగిందన్నారు.

# ఆర్యవైశ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుంది




- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అంకుశం ప్రతినిధి అమరావతి అక్టోబర్ 30:** రాష్ట్రంలోని ఆర్యవైశ్యులకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటామనిఅన్ని రంగాల్లో ఆర్యవైశ్యుల అభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేశ్ ఆధ్వర్యంలో వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ సంఘం, ఏపీ ఆర్యవైశ్య మహాసభ, ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి, వాసవీ ఫౌండేషన్, ఐవీఎఫ్ ప్రతినిధులు ప్రతినిధులు గురువారం కలిశారు. రాష్ట్రంలోని వైశ్యులను ఆర్య, శెట్టి, గుప్త, కోమటి, వేగిన, బుక్క, జనపశెట్టి అనే పేర్లతో సంభోదిస్తున్నారని, వారందరినీ ఆర్యవైశ్యులుగా ప్రభుత్వం గుర్తిస్తూ చర్యలు తీసుకోవాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఆది నుంచి సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తున్నారన్నారు. ఆర్థికంగానూ, రాజకీయంగానూ అభివృద్ధి చెందేలా ప్రాధాన్యమిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ను ఏర్పాటు చేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. 2018-19లో ఆర్యవైశ్యుల అభివృద్ధికి సీఎం చంద్రబాబు రూ.30 కోట్లు కేటాయించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. అన్ని కులాల మాదిరిగానే ఆర్యవైశ్యుల్లోనూ పేదలున్నారని, అటువంటి వారిని గుర్తించి ఆర్థికంగా అభివృద్ధే చెందేలా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే ఏపీ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ మాదిరిగా ఆర్యవైశ్యులకు ఆర్థిక భరోసా కల్పించడానికి సహకార క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. త్వరలోనే ఏపీ ఆర్యవైశ్య కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలను రూపొందిస్తున్నామన్నారు. ఏపీ ఆర్యవైశ్య కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా ఆర్యవైశ్యులకు రుణ సదుపాయం కల్పించి వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అయిదేళ్ల జగన్ పాలనలో ఆర్యవైశ్యులకు ఎటువంటి మేలు చేయలేదన్నారు. రాష్ట్రాభివృద్ధిలో ఆర్యవైశ్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి కొనియాడారు. ఆర్థిక రంగంలో, వ్యాపారాల నిర్వహణలో ఆర్యవైశ్యులు కీలకమని, తమ వ్యాపారాల నిర్వహణతో ఎందరికో ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. ఎంఎస్ఎంఈల ద్వారా ఇంటికో వ్యాపార వేత్తను తయారు చేసేలా సీఎం చంద్రబాబు ప్రణాళికలు సిద్ధంచేశారన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటులో ఆర్యవైశ్యులకు పెద్దపీట వేయబోతున్నామన్నారు.

**అమ్మవారి పేరుతో వాసవీ పెనుగొండగా నామకరణం**

అమరావతిలో పొట్టి శ్రీరాముల స్మారక స్మృతివనం ఏర్పాటుకు 6.8 ఎకరాల కేటాయించారని మంత్రి సవిత తెలిపారు. ఇటీవల ఆర్యవైశ్యుల కులదైవం కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ఆత్మార్పణ దినోత్సవం రోజున ప్రభుత్వ తరఫున అధికారికంగా పట్టు వస్త్రాల సమర్పించారన్నారు. కన్యకాపరమేశ్వరి అమ్మవారు జన్మించిన పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ గ్రామానికి వాసవీ పెనుగొండ గ్రామంగా త్వరలో పేరు మార్చనున్నామని, ఈ మేరకు త్వరలో జీవో రానుందని తెలిపారు. దామాషా ప్రకారం ఆర్యవైశ్యులకు పదవుల కేటాయిస్తున్నామన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాలు అందజేయబోతున్నామన్నారు.

**ఆర్యవైశ్యులుగా గుర్తించేలా కృషి**

వివిధ పేర్లతో సంభోదిస్తున్న ఆర్యవైశ్యులను ఒకే గొడుగు తీసుకొచ్చే ఆలోచన చేస్తున్నామని, ఇదే విషయం ఇప్పటికే సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని మంత్రి సవిత వెల్లడించారు. ఆర్య, శెట్టి, గుప్త, కోమటి, వేగిన, బుక్క, జనపశెట్టి...ఇలా వివిధ పేర్లతో పిలుస్తున్న వైశ్యులందరినీ ఆర్యవైశ్యులుగా గుర్తిస్తూ చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మొంథా తుఫాన్ తో భారీ నష్ట కలుగకుండా సీఎం చంద్రబాబునాయుడు, అధికార యంత్రాంగం తీసుకున్న చర్యలను ఆర్యవైశ్య సంఘాలు ప్రతినిధులు కొనియాడారు. అనంతరం మంత్రి సవితను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేశ్, భగవాన్ నారాయణ, చిన్ని రామసత్యనారాయణ, కె.రజనీ, తల్లం సత్యనారాయణ, వీవీకే నర్సింహారావు, కోనా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్లు, తృప్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయాలి

- మెప్మా అధికారులతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- పీఎం సూర్య ఘర్, మహిళా సంఘాల రుణాలపై చర్చ




**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 30:** అనంతపురం నగరంలో స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్లతో పాటు తృప్తి క్యాంటీన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మెప్మా అధికారులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. తన క్యాంప్ కార్యాలయంలో మెప్మా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. మెప్మా పీడీ విశ్వజ్యోతితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. మెప్మా విభాగ పరిధిలోని స్మార్ట్ స్ట్రీట్, మార్కెట్లు, తృప్తి క్యాంటీన్లు, స్వయం సహాయక సంఘాలకు రుణాలు, పీఎం సూర్య ఘర్ వంటి పథకాలపై సమీక్ష నిర్వహించారు. వీధి వ్యాపారులకు ఆధునిక, సాంకేతికతతో కూడిన అంగళ్లను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్లు తీసుకొచ్చింది. ఈ పథకం కింద లబ్ధిదారులను ఎంత మందిని ఎంపిక చేశారు..దీనిపై వారికి అవగాహన ఉందా అన్న అంశాల గురించి ఎమ్మెల్యే ఆరా తీశారు. పథకం యొక్క ప్రయోజాలను వారికి వివరించి.. లబ్ధిదారుల జాబితాలను సిద్ధం చేయాలన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలకు స్వయం ఉపాధి కల్పించడానికి తృప్తి క్యాంటీన్లను ప్రభుత్వం తీసుకొస్తోంది.. డ్వాక్రా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు మెప్మా, ఇతర సంస్థలు పెట్టుబడి, కంటైనర్లు, యంత్రాలు వంటి అవసరాలకు సహాయం చేయనున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 750 క్యాంటీన్లను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకోగా.. అనంతపురం నగరంలో ఎన్ని క్యాంటీన్లు ఏర్పాటు చేస్తారన్నది ఆరా తీశారు. దీనిపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే పీఎం సూర్య ఘర్ వలన కలిగే ఉపయోగాలను, ప్రభుత్వం అందించే సబ్సిడీల గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. అవకాశం ఉన్న ప్రతి ఇంటి మీద సోలార్ యూనిట్ ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు. గృహ వినియోగదారులకు అవసరమైన విద్యుత్ తో పాటు అదనంగా విద్యుత్ ఉత్పత్తి జరిగి.. వారికి లాభం చేకూర్చేలా చేయాలన్నారు. మరోవైపు పట్టణాల్లో స్వయం సహాయక సంఘాలకు ఇస్తున్న రుణాల సంఖ్య పెరగాలన్నారు. బ్యాంకర్లతో మాట్లాడి రుణాలు ఇప్పించేలా చొరవ తీసుకోవాలన్నారు. రుణం తీసుకున్న ప్రతి మహిళ క్రమం తప్పకుండా చెల్లించేలా చూడాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు.

# పరిశ్రమల స్థాపనకు అధికారులుకృషి చేయాలి

- పెట్టుబడి రాయితీ కింద 17 పరిశ్రమలకు రూ.12.46 కోట్లు మంజూరు
- అమ్మకం పన్ను రాయితీ రూ.1.10 కోట్లు, వడ్డీ రాయితీ పథకం ద్వారా రూ.16.18 లక్షలు మంజూరు
- జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్



**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి, అక్టోబరు 30:** శ్రీ సత్య సాయి జిల్లా ఆర్థిక ప్రగతికి పరిశ్రమల స్థాపనకు అధికారులు సమన్వయంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమల స్థాపన సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అనుమతులకు చేసుకున్న దరఖాస్తులను సమీక్షించారు. నిర్ణీత కాల వ్యవధిలోగా అనుమతులను సత్వర మంజూరు చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. వివిధ పరిశ్రమలకు సంబంధించిన రాయితీలను సమీక్షించి పెట్టుబడి రాయితీ కింద 17 పరిశ్రమలకు గాను రూ. 12.46 కోట్లు మంజూరు చేశారు. అదేవిధంగా ఐడిపి పాలసీ పథకం కింద అమ్మకం పన్ను రాయితీ రూ.1.10 కోట్లు, టెక్స్టైల్ పాలసీ పథకం ద్వారా వడ్డీ రాయితీ పథకం ద్వారా రూ.16.18 లక్షలు మంజూరు చేయడం జరిగింది. వచ్చే నవంబరు 14, 15 తేదీలలో విశాఖ పట్టణంలో జరిగే "పార్ట్నర్షిప్ సమ్మిట్"కు సంబంధించిన అవగాహన ఒప్పందాలు భూమి పూజలు పరిశ్రమల ప్రారంభోత్సవాల గురించి సమీక్షించారు. జిల్లా నుంచి పార్ట్నర్షిప్ సమ్మిట్ కు హాజరయే.. ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఐదు పరిశ్రమలు, అలాగే భూమి పూజకు సిద్ధంగా ఉన్న ఏడు పరిశ్రమల గురించి సమీక్షించారు. ఏపీఐఐసీ కి సంబంధించిన పరిశ్రమల ప్రగతిని మరియు వాటికి సంబంధించిన అంశాల గురించి కూడా సమావేశంలో చర్చించారు. హిందూపురం నందు గ్రీన్ కో కంపెనీ వారు నిరుద్యోగులకు సోలార్ ల్యాబ్ ట్రైనింగ్ కు సంబంధించిన పరికరాలు ఇన్స్టాల్ చేయడానికి ఆమోదం తెలిపారు. అనంతరం వివిధ అంశాలలో సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు.

ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజరు జే నాగరాజు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నాగ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి సమత, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీ సంపత్ కుమార్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాధాకృష్ణ, డిఆర్డిఏ పిడి నరసయ్య, ఎల్ డి ఎం రమణ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పేకాట మహమ్మారిని రూపుమాపుదాం..

శాంతి భద్రతల పరిరక్షణ మనందరి బాధ్యత..

సీఐ జయ నాయక్..



**అంకుశం న్యూస్ రాయదుర్గం అక్టోబర్ 30:** రాయదుర్గం పట్టణ రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో యువతకు శాంతి భద్రతలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..సమాజంలో యువత గౌరవంగా, బాధ్యతగా జీవించాలి. చెడు ప్రవర్తనలు, మద్యం, జూదం, వంటి దురవలక్షణాలకు స్వస్తి చెప్పాలి" అని సూచించారు. పేకాట మహమ్మారిని రూపుమాపేందుకు యువత ముందుకు రావాలని ఆయన కోరారు. అలాగే, అసాంఘిక కార్యకలాపాలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులతో పాటు ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమన్నారు.యువత చెడు మార్గాలకు దూరంగా ఉంటేనే సమాజం సుస్థిరంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువకులు పోలీసు సూచనలకు స్పందిస్తూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని ప్రతిజ్ఞ చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- : "ఇంటింటికి మంత్రి" కార్యక్రమానికి మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ శ్రీకారం
- : ఉరవకొండ పట్టణంలో ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్..




**అంకుశం న్యూస్అనంతపురం, అక్టోబర్ 30 :** ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక %డ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. గురువారం ఇంటింటికి మంత్రి కార్యక్రమానికి మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఉరవకొండ పట్టణంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ విస్తృతంగా పర్యటించి ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అక్కడికక్కడే ఆయా శాఖల అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.లిఉరవకొండ నియోజకవర్గంలో 240 కోట్ల రూపాయలకు రుణ ప్రణాళిక తయారు చేయడమైనదని, బ్యాంకు రుణాలు178 కోట్లు మరియు 60 కోట్లు స్త్రీనిధి రుణాల ద్వారా మహిళల జీవనోపాదులను మెరుగుపరచుటకు విరివిగా రుణాలు అందజేసి వారి జీవ ఆదాయ అభివృద్ధిని పెంచుటకు కృషి చేయడం జరుగుతున్నదని డీఆర్డీఏ పిడి శైలజ తెలుపగా, మన డబ్బులు - మన లెక్కలు కార్యక్రమం కింద మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేయడానికే గుర్తింపు కార్డులు

-ఎన్నికల నమోదు సహాయ అధికారి బి.విజయకుమారి



**రాప్తాడు, అంకుశం న్యూస్ అక్టోబర్ 30:** క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేయడానికే ఎన్నికల సంఘం బీఎల్ఓలకు గుర్తింపు కార్డులు జారీ చేస్తోందని రాప్తాడు నియోజకవర్గ ఎన్నికల నమోదు సహాయ అధికారి బి.విజయకుమారి తెలిపారు. గురువారం రాప్తాడు తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సువర్ణతో కలిసి బూత్ లెవల్ అధికారులకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఏఈఆర్ఓ విజయకుమారి మాట్లాడుతూ ఓటర్ల వద్దకు వెళ్ళినప్పుడు ? ఎదుర్కొంటున్న సవాళ్లను గమనించిన ఎలక్షన్ కమిషన్?, బీఎల్?ఓలకు, పౌరులకు మధ్య అంతరాలు తొలగించి, వారిని మరింత ఇంటరాక్టివ్?గా మార్చడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కార్డులపై పోల్? ప్యానల్? లోగో, పేరు, దాని కింద బీఎల్?ఓ ఫొటో, పేరు అసెంబ్లీ నియోజకవర్గం పేరు, కార్డ్ దిగువ భాగంలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్? (ఈఆర్?ఓ) సంతకం కూడా ఉంటుందన్నారు. బీఎల్?ఓలకు ఈ ఐడీ కార్డులు ఉండడం వల్ల, పౌరులు వారిని సులభంగా గుర్తించగలుగుతారు. వారికున్న సందేహాలను అడిగి, తగిన సమాధానం పొందగలుగుతారన్నారు. దీని వల్ల ఎన్నికల కార్యకలాపాలు చాలా సులభతరం అవుతాయన్నారు. బీఎల్?ఓలు ఇంటింటికీ తిరిగి పనిచేయాల్సి ఉన్నందున వారికి సరైన గుర్తింపు కార్డు లేకపోవడం క్షేత్రస్థాయిలో బీఎల్?ఓలకు ఇబ్బందులు ఎదురవుతున్నందున ఐడీ కార్డులు ఇవ్వడం వల్ల వారిని గుర్తించడం సులభం అవుతుందని, పౌరులు కూడా వారితో నమ్మకం మాట్లాడడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు.

## రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో 31 వతేది సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి...



ధర్మవరం లో ఐక్యతా ర్యాలీ **-అంకుశం న్యూస్ ధర్మవరం, అక్టోబర్ 30:** భారతదేశపు ఉక్కుమనిషి, జాతి సమైక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని, దేశవ్యాప్తంగా జరుగుతున్న "జాతీయ ఐక్యతా దినోత్సవ" కార్యక్రమాలలో భాగంగా ధర్మవరం పట్టణంలో శుక్రవారం ఘనంగా ఐక్యతా ర్యాలీ నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు.

## నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారిలి




**అంకుశం ప్రతినిధినంద్యాల, అక్టోబర్ 30:** నంద్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను పంట పొలాలనుతుఫాన్ ప్రభావంతో నంద్యాల జిల్లా పలు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా అన్ని మండలాల్లో కూడా పంట నష్టం అంచనాలను రైతుల వారీగా APAIMS అప్లికేషన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గురువారం బండి ఆత్మకూరు మండలంలోని సంత జూటూరు, ఏ.కోడూరు గ్రామాలలోని రైతు పంట పొలాలను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు.లిఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రైతు తన పంట నష్టం వివరాలను గ్రామ వ్యవసాయ అధికారి ద్వారా "ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ సిస్టం (APAIMS)" యాప్‌లో నమోదు చేయించుకోవాలని సూచించారు. ఏ రైతు కూడా ఈ ప్రక్రియలో మినహాయించబడకూడదని, పంట నష్టం అంచనాలు 100 శాతం ఖచ్చితంగా ఉండేలా అధికారులు పని చేయాలని ఆదేశించారు. తుఫాన్ ప్రభావంతో పొంగిన వాగులు, వంకల నీరు రైతుల పొలాల్లోకి ప్రవహించడంతో విస్తారమైన పంట నష్టం సంభవించిందన్నారు. రైతుల ఆందోళనలను అర్థం చేసుకుని, వారికి తగిన భరోసా కల్పించారు.